RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 02 సంచిక - 62 పేజీలు - 04 వెల - 04/- మంగళవారం 10 డిసెంబర్ 2024

## మంత్రివర్గంలోకి నాగబాబు



చంద్రబాబు కీలక నిర్ణయం ,అధికారికంగా ప్రకటన విడుదల

దాంతో నాలుగుకు పెరిగిన జనసేన మంత్రుల సంఖ్య

బీద కు మరో చాన్స్ పెద్దల సభకు సానా సతీష్

అమరావతి ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9:
మెగా బ్రదర్ నాగబాబు మంత్రి పదవి చేపట్టడం ఖాయమైంది. నాగబాబుకు రాజ్యసభ చాన్స్ ఇస్తారంటూ జరిగిన ప్రచారానికి నేటితో తెరపడింది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబును రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించినట్టు సీఎం చంద్రబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా, పాతికమంది మంత్రులకు అవకాశం ఉంది. ప్రస్తుతం చంద్రబాబు క్యాబినెట్ లో 24 మంది మంత్రులు ఉన్నారు. జనసేన పార్టీకి 4 మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉండగా, ప్రస్తుతం పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ మంత్రులుగా ఉన్నారు. ఇప్పుడు జనసేన నుంచి నాలుగో మంత్రిగా నాగబాబు క్యాబినెట్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. .టిడిపి రాజ్యసభ సభ్యులుగా పోటీ





చేసే అభ్యర్థుల పేర్లను తెలుగు దేశం పార్టీ ప్రకటించింది. రాజ్య సభ స్థానానికి రాజీనామా చేసి వైసిపి నుంచి టీడీపీ లోకి చేరిన బీద మస్తాన్ రావు మరోసారి అవకాశం ఇచ్చారు చంద్రబాబు. ఇక కాకినాడ లోకసభ సీటు ఆశించి సమీకరణ లతో జన సేన అభ్యర్థికి దక్కడం తో డీలపడిన సానా సతీష్ ను పెద్దల సభకు పంపనున్నారు. ఈ మేరకు ఈ ఇద్దరు పేర్లను ఖరారు చేస్తూ టీడీపీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇక మూడో సీటు బీజేపీ. కి కేటాయించగా ఆర్ కృష్ణయ్య ను ఆ పార్టీ బరిలోకి దింపింది.రేపు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయనున్నారు.

### ఏపీ రాజ్యసభ బీజేపీ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

ఎన్నికల తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీకి రాజీనామా చేసిన కృష్ణయ్య

2లో



## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పి డి ఎఫ్ అభ్యర్థి గోపి మూర్తి విజయం

కాకినాడ ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9:
ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలలో పి డి ఎఫ్ అభ్యర్థి గోపి మూర్తి విజయం సాధించారు.మొదటి ప్రాధాన్యత ఓట్ల తోనే ఆయన గెలుపొందడం విశేషం..పి డి ఎఫ్ అభ్యర్థి గోపి మూర్తి. గోపి మూర్తికి ఎనిమిది వేలకు పైగా మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి.పోలైన ఓట్లను బట్టి 7745 తొలి ప్రాధాన్యత ఓట్లు సాధించిన అభ్యర్థిది విజయం అవుతుంది. ఈ తరుణం లోనే ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి గోపి మూర్తి కి ఎనిమిది వేల కు పైగా తొలి ప్రాధాన్యత ఓట్లు లభించాయి దీంతో ఆయన విజయ సాధించినట్లు అధికారులు ప్రకటించారు.

## ఆర్బీఐ కొత్త గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా

ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం

ప్రస్తుతం రెవెన్యూ శాఖ కార్యదర్శిగా ఉన్న సంజయ్ మల్హోత్రా



ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9:
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు. శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ గా 2018 డిసెంబరు 12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్ గా సేవలు అందించనున్నారు.
సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు.
సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా... తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వరించారు.

## విజయసాయిరెడ్డిపై కేసులు నమోదు చేస్తాం

: ఏపీ హెూం మంత్రి అనిత

తప్పులు బయటపడుతున్నాయని

స్థాయి, వయసు మరిచిపోయి మాట్లాడుతున్నారని మండిపాటు

పద్ధతిగా మాట్లాడాలని హితవు



అమరావతి, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9:
చేసిన తప్పులు బయటపడుతున్నాయనే భయంతో వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. స్థాయి, వయసు మరిచిపోయి చిల్లరగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. చంద్రబాబును విమర్శించినా... తమకు, పవన్ కల్యాణ్ కు మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నించినా విజయసాయిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పద్ధతిగా మాట్లాడాలని హితవు పలికారు.తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసుకోవాలని విజయసాయి ధైర్యంగా చెప్పాలని అనిత అన్నారు. ఆయనపై కచ్చితంగా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమాలపై కూడా విచారణ జరుగుతోందని... నిందితులను వదిలిపెట్టబోమని చెప్పారు. వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా రావని అన్నారు.
విజయవాడలోని సబ్ జైలును ఈరోజు అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జైల్లో పరిస్థితులను తెలుసుకోవడానికి వచ్చానని చెప్పారు. జైల్లో మౌలిక వసతులపై ఆరా తీయడం జరిగిందని తెలిపారు. జైలు అధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతోందని, రెండు రోజుల్లో నివేదిక వస్తుందని, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



2లో

### పవన్ కల్యాణ్ ను చంపేస్తామంటూ బెదిరింపు కాల్స్...

పోలీసులను అలర్ట్ చేసిన హెూంమంత్రి అనిత


పవన్ కు, పోలీసులకు తెలియజేసిన కార్యాలయ సిబ్బంది

### కుక్కల విద్యాసాగర్ కు బెయిల్

జెత్వానీ కేసులో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్

వాదనలు వినిపించిన నిరంజన్ రెడ్డి

ఇదే కేసులో సస్పెండైన ముగ్గురు ఐపీఎస్ అధికారులు



2లో

## ప్రేమోన్మాది ఘాతుకం యువతి సజీవ దహనం

నంద్యాల జిల్లా నందికొట్కూరులో ఘటన

ప్రేమించలేదనే కారణంతో బాలికపై పెట్రోల్ పోసి నిప్పంటించిన బాలుడు

బాలిక మృతి.. బాలుడికి తీవ్ర గాయాలు

నంద్యాల ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9:
రాష్ట్రంలో మరో దారుణ సంఘటన చోటు చేసుకుంది. ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ పోసి.. తగలబెట్టిన దారుణ సంఘటన వెలుగు చూసింది. నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి నగర్ లో ప్రేమను కాదన్నందుకు లహరి అనే 17 సంవత్సరాల బాలికపై నోట్లోబట్టలు కుక్కి పెట్రోల్ పోసి నిప్పంటించాడు. బాలికను ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆ బాలిక మరణించినట్లు సమాచారం.బాలికపై పెట్రోల్ పోసిన





అనంతరం తనకు తాను పెట్రోల్ పోసుకొని నిప్పు అట్టించుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు.యువకుడు పరిస్థితి విషమం, ఆసుపత్రికి తరలించారు. వెల్దుర్తి మండలం కలగొట్ల గ్రామానికి చెందిన రాఘవేంద్ర నందికొట్కూరు లోని ఇంటర్ చదువుతున్న విద్యార్థిని లహరి ని గత కొంతకాలంగా ప్రేమిస్తున్నానని వెంటపడ్డాడు. దీనికి అమ్మాయి అంగీకరించకపోవడంతో పెట్రోల్ పోసి తగలబెట్టిన సంఘటన జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.
బాల బాలికలు ప్రేమ అనే అపరిపక్వ ఆలోచనల వల్ల ఇలాంటి హత్య ఆత్మ హత్య లకు దారి తీస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి. ప్రాథమిక విద్యావిధానాలు బాల బాలికలకు సామాజిక అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన అవసరం ఉందని, మానసిక నిపుణులు పేర్కొంటున్నారు

## రామ్ గోపాల్ వర్మకు మరోసారి ఊరటను కల్పించిన హైకోర్టు

వర్మపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దంటూ ఇంతకు ముందు హైకోర్టు ఆదేశాలు

రానున్న శుక్రవారం వరకు పాత ఉత్తర్వులే కొనసాగుతాయన్న హైకోర్టు

వర్మ ముందస్తు బెయిల్ పిటిషన్ ను రేపు విచారించనున్న హైకోర్టు

అమరావతి, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9: ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ఏపీ హైకోర్టు మరోసారి ఊరటను కల్పించింది. వర్మపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలను పొడిగించింది. రానున్న శుక్రవారం వరకు గత ఆదేశాలను పొడిగించింది. మరోవైపు వర్మ ముందస్తు బెయిల్ పిటిషన్ పై హైకోర్టు రేపు విచారణ జరపనుంది. పోలీసులు తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశం ఉందనే ఆందోళనను వర్మ తన పిటిషన్ లో పేర్కొన్నారు. ఇంకోవైపు వర్మ ఇప్పటి వరకు పోలీసు విచారణకు హాజరుకాలేదు. సోషల్ మీడియాలో మాత్రం వర్మ చాలా యాక్టివ్ గా ఉంటున్నారు. అల్లు అర్జున్, 'పుష్ప-2' సినిమా గురించి ఆయన ప్రతిరోజు ట్వీట్లు చేస్తున్నారు.

# ఎంత మందిని కనాలో కూడా మీరే నిర్ణయిస్తారా?




**నేడే అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం**

అమరావతి, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9:
ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం? నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం నరజాతి చరిత్ర సమస్తం రణరక్త ప్రవాహాసిక్తం' అన్నారు మహాకవి శ్రీశ్రీ. రక్తం ఏరులైపారు తున్నా, బాంబులకు శరీరాలు శకలాలుగా మారుతున్నా? ఆగని హక్కుల పోరాటం. కొండలు గుట్ట ల్లోని విలువైన ఖనిజాల కోసం హక్కుల హననం ఒకవైపు, మతం పేరుతో మైనార్టీల హక్కులపై నిరంతర దాడి మరోవైపు? యధేచ్ఛగా సాగిపోతోంది. గాజా నుంచి మణిపూర్ వరకూ సాగుతోన్న మారణహోమం మనకిదే గుర్తు చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా నేడు మానవ హక్కులపై దాడి జరుగుతోంది. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ వివక్షలకు గురవుతూనే వున్నారు. యుద్ధం జరుగుతున్న ప్రతిచోటా మొదటి బాధితులు బాలలు, మహిళలే. ఎవరినీ చిత్ర హింసలకు గురిచేయరాదు. ఎవరినీ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదని ఐక్యరాజ్య సమితి రూపొందించిన మానవ హక్కుల పత్రం స్పష్టం చేస్తోంది. అందరి హక్కులు కాపాడతామని ఐరాస సభ్యదేశాలు సంకల్పం తీసుకున్నాయి. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తోన్న జాతి హననంపై ఐక్యరాజ్యసమితితో పాటు మానవహక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా? మానవ హక్కుల పరిరక్షకులుగా ఫోజు పెట్టే అమెరికా కానీ, ఇతర పశ్చిమ దేశాలు కానీ ప్లలెత్తు మాట అనడంలేదు. మరోవైపు, మణిపూర్ తగలబడుతోంటే భారత్‌లో ప్రజాస్వామ్యం విలసిల్లుతోందని గొప్పలు చెప్పుకుంటూ విదేశీ పర్యటనల్లో మునిగితేలుతున్నారు ప్రధాని నరేంద్రమోడీ. ప్రపంచంలోనే అతి పెద్ద జనాభా కలిగిన భారత్ ఇప్పటికే ఆహార అభద్రత, పర్యావరణం, నిరుద్యోగం, పిల్లల్లో రక్తహీనత వంటి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, ఇది చాలదన్నట్లు? ఇకనుంచి కొత్త జంటలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు.. అస్సాంలో బీఫ్ తినడంపై నిషేధం విధించింది అక్కడి బిజెపి ప్రభుత్వం. వాస్తవానికి అక్కడ బీఫ్ తినడం నిషేధం కాదు. ఉత్తరప్రదేశ్‌లో ఒక హిందువు ఇంటిని ఓ ముస్లిం డాక్టర్ కొనుక్కున్నాడని నానాయాగీ చేసి, ఆ ఇంటిని తిరిగి ఇప్పించేశారు. దేశంలో ప్రతిరోజూ? ప్రతిచోటా హక్కుల ఉల్లంఘన సాగిపోతూనే వుంది. ప్రజలు ఏమి తినాలో, ఏమి ధరించాలో, ఏ యిల్లు కొనుగోలు చేయాలో? చివరకు ఎంతమంది బిడ్డలను కనాలో కూడా వారే నిర్ణయించేస్తూ? హక్కులను పాతరేస్తున్నారు. 'మన పోరాటం డబ్బుకోసం కాదు, అధికారంకోసం కాదు? స్వేచ్ఛ, మానవత్వ పునరుద్ధరణలే మన లక్ష్యాలు' అంటారు అంబేద్కర్. సృష్టిలోని ప్రతి వ్యక్తికీ హక్కులుంటాయి. ఒక వ్యక్తి అభివృద్ధి సాధించాలంటే, ఆహారం, విద్య, వైద్యం, నైపుణ్యం, స్వేచ్ఛ వంటి సదుపాయాలతో పాటు ముఖ్యంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ వుంటుంది. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి మానవీయ విలువలను సమర్థించే ప్రజాస్వామ్య వ్యవస్థలో కనుమరుగవుతున్న ఈ హక్కుల కోసం పోరాటం చేయాల్సివస్తోంది. సమానత్వం, భావప్రకటన, వ్యక్తి స్వేచ్ఛ, మత స్వేచ్ఛ వంటివి రాజ్యాంగం ఈ దేశ పౌరులకు ప్రసాదించిన హక్కులు. ఒక వ్యక్తి హుందాగా, స్వేచ్ఛగా బతకడానికి అవి కనీసావసరం. ఇవి ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగం. అణచివేతలేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగించే కృషికి గుర్తుగా ప్రతి యేడాది డిసెంబర్ 10ని 'మానవహక్కుల దినోత్సవం'గా ప్రపంచమంతా పాటిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి, విధ్వంసం నుంచి కాపాడేందుకు అంతర్జాతీయ సమాజం మేల్కొనాలి.

# బలపడుతున్న అల్పపీడనం.. ఈ నెల 15 వరకు వర్షాలు

అమరావతి, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9:
బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడుతోంది. దీని ప్రభావంతో ఈనెల 11 నుంచి నాలుగు రోజులపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవనున్నాయి. ఆగ్నేయ బంగాళాఖాతం ఆనుకుని తూర్పు ఈక్వటోరియల్ హిందూ మహాసముద్రంలో అల్పపీడనం కొనసాగుతోందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా పయనించి రానున్న 24 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. ఈనెల 11నాటికి శ్రీలంక-తమిళనాడు తీరాలకు ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలోకి చేరే అవకాశముందన్నారు. దీని ప్రభావంతో డిసెంబర్ 15 వరకు కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు. తాజా వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కోతకు వచ్చిన పంట చేతికి అందకుండా పోతుందేమోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.



### కలెక్టర్లకు సీఎం కీలక ఆదేశాలు

వర్ష సూచన నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఇప్పటికే పంట కోసి ధాన్యాన్ని రాసులుగా పోసి ఉంటే ఆ ధాన్యం వర్షాలకు తడవకుండా కాపాడేందుకు వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ధాన్యపు రాశులను వర్షాలకు తడవకుండా సమీప రైసు మిల్లులకు తరలించేలా చూడాలన్నారు. అలాగే, ఎక్కడైనా రైతులు కోతలు కోసి ధాన్యాన్ని రాసులుగా వేసి ఉంటే ఆ ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు సమకూర్చాలని నిర్ధేశించారు. వర్షాలు పడే సమయంలో రైతులెవరూ పంట కోత చేయకుండా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.

# ఏపీ రాజ్యసభ బీజేపీ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

**ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలు**

**పార్టీలో చేరిన ఆర్.కృష్ణయ్యకు సముచిత గౌరవం ఇచ్చిన బీజేపీ**

**ఎన్నికల తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీకి రాజీనామా చేసిన కృష్ణయ్య**



అమరావతి, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9:
వైసీపీని వీడి బీజేపీలో చేరిన మాజీ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు ఆ పార్టీ సముచిత గౌరవాన్ని ఇచ్చింది. ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా కృష్ణయ్యను బీజేపీ ప్రకటించింది. గతంలో ఆయన వైసీపీ తరపున రాజ్యసభకు వెళ్లారు. ఎన్నికల తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. మరోవైపు హర్యానా నుంచి రేఖాశర్మను, ఒడిశా నుంచి సుజిత్ కుమార్ ను రాజ్యసభ అభ్యర్థులుగా బీజేపీ నాయకత్వం ఎంపిక చేసింది. వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వాలకు ఆర్ కృష్ణయ్యతో పాటు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావులు కూడా రాజీనామా చేయడం తెలిసిందే. మోపిదేవి, బీద మస్తాన్ రావు టీడీపీలో చేరారు.

# పవన్ కల్యాణ్ ను చంపేస్తామంటూ బెదిరింపు కాల్స్...

## పోలీసులను అలర్ట్ చేసిన హెూంమంత్రి అనిత

అమరావతి, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9:
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను చంపేస్తామంటూ ఇవాళ ఆయన కార్యాలయానికి బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయి. అంతేకాదు, పవన్ ను ఉద్దేశించి అభ్యంతరకర రీతిలో ఆ వ్యక్తి సందేశం కూడా పంపినట్టు తెలిసింది. ఈ బెదిరింపు కాల్స్ వ్యవహారాన్ని డిప్యూటీ సీఎం కార్యాలయ సిబ్బంది పవన్ కల్యాణ్, పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.
పవన్ కార్యాలయానికి బెదిరింపు కాల్స్ రావడం పట్ల హెూంమంత్రి అనిత స్పందించారు. ఈ వ్యవహారంపై ఆరా తీశారు. వెంటనే పోలీసు



ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. వారితో మాట్లాడిన అనిత, వెంటనే నిందితులను అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. హెూంమంత్రి ఆదేశాల నేపథ్యంలో, పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. పవన్ కార్యాలయానికి బెదిరింపు ఫోన్ కాల్ చేసిన వ్యక్తిని కృష్ణలంక పోలీసులు గుర్తించారు. విజయవాడ లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్ లో ఉంటున్న మల్లికార్జున్ ఈ కాల్ చేసినట్టు నిర్ధారించారు. దాంతో, మల్లికార్జున్ ఫోన్ ట్రాక్ చేసేందుకు ప్రయత్నించగా... మల్లికార్జున్ ఫోన్ స్విచాఫ్ చేశాడు.

# కుక్కల విద్యాసాగర్ కు బెయిల్

అమరావతి, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9:
ముంబై సినీ నటి జెత్వానీ కేసులో నిందితుడు కుక్కల విద్యాసాగర్ కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనకు షరతులతో కూడిన బెయిల్ ను హైకోర్టు మంజూరు చేసింది. జెత్వానీ, పోలీసుల తరపున న్యాయవాది నర్రా శ్రీనివాస్, విద్యాసాగర్ తరపున న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదలను వినిపించారు. వాదనల సందర్భంగా నర్రా శ్రీనివాస్ తన వాదనలను వినిపిస్తూ... విద్యాసాగర్ కు బెయిల్ మంజూరు చేస్తే కేసును ప్రభావితం చేస్తాడని చెప్పారు. ఈ కేసులో కుక్కల విద్యాసాగర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతి రాణా తాతా, విశాల్ గున్నీ, ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ, ఏసీపీ హనుమంతరావులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ లతో పాటు అధికారులందరిపైనా సస్పెన్షన్ వేటు పడింది.

# విశాఖ డెయిరీపై ఆడిట్ జరగాల్సిందే

## విశాఖ డెయిరీని పరిశీలించిన ప్రత్యేక హౌస్ కమిటీ

విశాఖ, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9:
విశాఖ డెయిరీలో అవకతవకలపై ఏర్పాటైన అసెంబ్లీ సభా సంఘం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. సభా సంఘం ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో, సభ్యులు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, గౌతు శిరీష, ఆర్ వి ఎస్ కె కె రంగారావు, దాట్ల సుబ్బరాజు, బొండా ఉమామహేశ్వరరావు ఈ ఉదయం విశాఖ చేరుకున్నారు. బస చేసిన హెూటల్ నుంచి అందరూ విశాఖ డెయిరీ చేరుకున్నారు. అధికారులతో కలిసి విశాఖ డెయిరీని ప్రత్యక్షంగా పరిశీలించారు. సుమారు ముడు గంటలు డైయిరీ పై సమీక్ష నిర్వహించారు. అలాగే జిల్లా అధికారులతో సభ సంఘం సమీక్ష నిర్వహించింది.విశాఖ డెయిరీ పరిశీలించిన అనంతరం సభా సంఘం ఛైర్మన్ జ్యోతులు నెహ్రూ మీడియాతో మాట్లాడారు. స్పీకర్ ఆదేశాలతోనే విశాఖ డెయిరీ పరిశీలించామన్నారు. పరిశీలన తరవాత మా సందేహాలు మరింత పెరిగాయన్నారు. వీటి మీద ఒక నిపుణుల కమిటీ వేయాలని తెలిపారు. అలాగే విశాఖ డెయిరీ మీద ఆడిట్ జరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. తమ పరిశీలన సమయంలో విశాఖ డెయిరీ ఛైర్మన్ హాజరు కాలేదని, కేవలం ఎండీ మాత్రమే పాల్గొన్నారని వెల్లడించారు. విశాఖ డెయిరీ నాలుగు జిల్లాలో పరిధిలో ఉంది కనుక నాలుగు జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తామన్నారు. పాడి రైతులకు నష్టం జరగకుండా నిర్ణయం తీసుకుంటామని వివరించారు. కమిటీ నివేదికను అసెంబ్లీకి అందిస్తామని జ్యోతుల నెహ్రూ తెలిపారు. రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్పీకర్ ఆదేశాలతో విశాఖ డెయిరీ పై హౌస్ కమిటీ వేశారన్నారు. ఇప్పటిదాక విశాఖ డైరీ మీద అనేక అనుమానాలు సందేహాలు ఉన్నాయని, కానీ ఇక్కడకు వచ్చాక ఆ సందేహాలు మరింత పెరిగాయని వెల్లడించారు. పాడి రైతులను అడిగితే డబ్బులు తగ్గించారని చెబుతున్నారు, యాజమాన్యం మాత్రం అదేమీ లేదని చెప్తోందని తెలిపారు. విశాఖ డైరీ ని కమిటీ మరో సారి పరిశీలిస్తుందని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. విశాఖ డెయిరీ ముందు నిరసన చేస్తున్న కార్మికులను సభా సంఘం సభ్యులు పలకరించారు. వారి నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. త్వరలో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తామన్నారు. విశాఖ డైయిరీ సమస్యలు కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఇద్దరూ రైతుల సంక్షేమం కోసం ఆలోచిస్తున్నారని కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.

# సీఎం చంద్రబాబుకు బొత్స సత్యనారాయణ ధన్యవాదాలు

అమరావతి, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 9:
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ నేతలు ఎన్నో మాటల తూటాలు పేలారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను కూడా ఎన్నో సార్లు తప్పుబట్టారు. వైసీపీ పాలనే బెటర్ అంటూ పోకడలకు పోయారు కూడా. ఇప్పుడు తాజాగా ప్రభుత్వం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను ఉద్దేశిస్తూ ఎమ్మెల్సీ బొత్స సత్యానారాయణ పలు వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. వైసీపీ హయాంలో నాడు-నేడు కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులు పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో కనిపించాయంటూ



కామెంట్స్ చేశారు. బొత్స ఇంకా మాట్లాడుతూ.. విశాఖలో డ్రగ్స్ వ్యవహారంపై తాను మళ్ళీ కేంద్రానికి లేఖ రాస్తున్నట్లు తెలిపారు. “డ్రగ్స్‌కు సంబంధించి మాపై విష ప్రచారం చేశారు.. ఎన్నికల్లో లబ్ధి పొందారు” అంటూ విరుచుకుపడ్డారు. ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజా ప్రతినిధులు పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించామని తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని పార్టీ నిర్ణయించిందన్నారు. వర్షాల నేపథ్యంలో రైతాంగం ఇబ్బందులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల13 వ తేదీన అన్ని కలక్టరేట్‌లో వినతిపత్రలు అందజేస్తామన్నారు. ఈనెల 27వ తేదీన విద్యుత్ చార్జీలు పెంపుపై విద్యుత్ కార్యాలయాలలో వినతిపత్రలు అందజేయనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ భారాలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.

## ఉర్దూ జూనియర్ కళాశాలలో కంప్యూటర్లు పంపిణీ చేసిన ఎన్ఎండి ఫయాజ్.







ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 09:
నంద్యాల ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ బి కరీముల్లా అధ్యక్షతన నిర్వహించిన కంప్యూటర్ లా పంపిణి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని విద్యార్థినిలకు కంప్యూటర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ గతంలో మన ప్రియతమ నాయకుడు , మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట ఇచ్చిన ప్రకారం ఈరోజు విద్యార్థులకు కంప్యూటర్ లు పంపిణీ చేయడం జరిగిందని . కావున విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల పట్టణ అధ్యక్షులు మునియర్ ఖలీల్ అహ్మద్ ఇమాముల సంఘం అధ్యక్షుడు అంజాద్ భాష , టిడిపి నాయకులు మిద్దె ఉసేని, 15 వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్ కామిని మల్లికార్జున, ఇసుక చాంద్, ప్రభాకర్, సుబ్బు తదితరులు పాల్గొనడం జరిగినది.

## జిల్లా పోలీసు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమానికి 70 ఫిర్యాదులు.

### -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.

### - అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 09:
నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్దగల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని 70 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.
చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలి. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యాక్రమంలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అతారింటి వేదింపులు,ఉదోగం ఇప్పిస్తానని మోసాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు మొదలగునవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు గారితో పాటు ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అయ్యప్ప 45వ మండల విళక్కు దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్ , రామచంద్ర రావు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
నంద్యాల పటంలోని శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజము వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 45వ మండల విళక్కు దీపోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు పాల్గొని ప్రత్యేక పూజలు ( ఆయుధ పూజ , మూలవిరాట్ కు పుష్పాభిషేకం ) నిర్వహించారు . ఈ సందర్భంగా సింగారి మేళం కేరళ బృందం చే గురు స్వాముల ఆధ్వర్యంలో కళశ యాత్రను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వామి పి లక్ష్మయ్య, పసుపులేటి జనార్ధన్, బోయ రామకృష్ణ , శేగు నాగరాజు కామిని మల్లికార్జున , మిద్దె హుస్సేన్, అర్చకులు గోపీనాథ్ స్వామి, గోవిందు నాయుడు శ్రీరామ్ మూర్తి , నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు వైద్య పరీక్షలు.




**ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 09:**
మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష పథకంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సోమవారం వైద్య అధికారి డాక్టర్ వెంకటరెడ్డి గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. గర్భిణులందరూ ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి.

### -ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 141 ఫిర్యాదులు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 09:
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత గడువులోగా వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న 927 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తొమ్మిది రీఓపెన్ కేసులను సాయంత్రంలోగా క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చి పెండింగులో వున్న ఒక్క సమస్యను కూడా క్లియర్ చేయాలన్నారు. 24, 48,72 గంటలలో పరిష్కరించాల్సిన సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ మొదటి అంశమే పిజిఆర్ఎస్ రెడ్రసల్ పై సమీక్ష ఉంటుందని ఈ రెండు రోజుల్లో పరిష్కరించాల్సిన సమస్యలన్నింటిని పరిష్కరించి అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు

1)తరిగోపుల గ్రామ నివాసితురాలు మద్దమ్మ సర్వే నెం. 497లో 33.58 ఎకరాలు తన పేరు మీద ఉన్నట్లు పట్టా ఇచ్చారని... భూమి మీద తానే సాగు చేసుకుంటున్నానని సంబంధిత భూమిని అన్య వ్యక్తులపై వ్రాసారని తన సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
2) 167కె జాతీయ రహదారిలో హౌసింగ్ లేఔట్ కాలనీలో గృహాలు కోల్పోయిన 130 బాధిత కుటుంబాలకు నష్ట పరిహార చెల్లింపు, ప్రత్యామ్నాయ స్థల ఏర్పాటుపై ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆత్మకూరు ఆర్డీవోను ఆదేశించారు.
3) నందికొట్కూరు మండలానికి చెందిన పెద్ద శేషన్న తన తండ్రికి మద్దిగట్ల గ్రామ సర్వే నంబర్ 112/2,113/4బీ మరియు 67/1ఎ8 లలో 3 ఎకరాల 31 సెంట్ల పొలం ఉందనీ తండ్రి మరణానంతరం తన చిన్నాన్న కొడుకు ఎవ్వరికీ తెలియకుండా అతని పేరు మీద ఆన్లైన్లో మరియు పట్టాదారు పాసు పుస్తకాలు చేయించుకున్నాడని రికార్డులు పరిశీలించి తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 141 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి.!

### -అన్ని పారామీటర్లలో జిల్లాను ముందు స్థానంలో వుంచండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 09:
ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేసి అన్ని పారామీటర్లలో జిల్లాను ముందు ముందు స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో కోఆర్డినేషన్ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల లక్ష్యసాధనను అధికార బృందాలు క్షేత్రస్థాయిలో సమయస్ఫూర్తితో పనిచేసి అన్ని పారామీటర్లలో ముందుండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఆర్డిఏ, డిఎంహెచ్ఓ ఇతర శాఖలు ప్రాధాన్యత కార్యక్రమాల లక్ష్య సాధనలో కుంటు పడిన అంశాలను తన దృష్టికి తీసుకువచ్చి సమీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ల సదస్సులో ప్రతి అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్లాట్లు ఇచ్చి క్షుణ్ణంగా సమీక్షిస్తున్న నేపథ్యంలో అధికారులు నిర్దేశిత లక్ష్యసాధనపై దృష్టి సారించి నివేదికలు ఇవ్వాలన్నారు. జిల్లాలో వరి, ఇతర ధాన్యపు పంట దిగుబడులను రోడ్లపై ఆరవేస్తున్నారని అకాల వర్ష కారణంగా ధాన్యం తడవకుండా రైతులను అప్రమత్తం చేయాలని విలేజ్ గ్రామ వ్యవసాయ అధికారులు, రెవెన్యూ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.
ఈ పంట భీమా ప్రీమియం చెల్లింపు కింద వివిధ పంటలకు తక్కువ రుసుమును ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లిస్తే దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లిస్తుందన్న అంశాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు. తొలిరోజు నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై 430 గ్రీవెన్స్ వచ్చాయని వీటన్నింటిని ఆన్లైన్ చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భూ సమస్యలతో పాటు స్వీకరించిన ఇతర సమస్యలను కూడా అదర్ సోర్సెస్ కింద అప్లోడ్ చేసుకుని పరిశీలించాలన్నారు. ఆదివారం జరిగిన జడ్పీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన దొర్నిపాడు బాయ్స్ హాస్టల్ సమీపంలో ఉన్న వైన్ షాపుపై చేసిన ఫిర్యాదుపై నిబంధనల ప్రకారం పరిశీలించి సంబంధిత మద్య దుకాణంపై వెంటనే నివేదికలు ఇవ్వాలని ఎక్సైజ్ సూపరిండెంటెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలని డిఆర్ఓ, ఇరిగేషన్ ఎస్ఈని ఆదేశించారు. మెగా పేరెంట్ టీచర్ల సమావేశాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు సంబంధించి అధికారులను కలెక్టర్ అభినందించారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణుచరణ్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఫ్రీ హోల్డ్ భూముల డేటాను కూడా వేగవంతం చేయాలన్నారు.

## ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన అమ్మాయిని కాపాడిన నంద్యాల జిల్లా శ్రీశైలం పోలీసులు





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 09:
నిన్నటి దినము అనగా 08.12.2024 వ తేదీ ఆదివారం సాయంత్రం సుమారు 04.00 గంటల సమయంలో గుంటూరు జిల్లా, తెనాలి మండలం, కొలకలూరు గ్రామానికి చెందిన బుర్రి వెన్నెల, వయస్సు 24 సం.లు, డాటర్ ఆఫ్ నరసింహారావు ఇంట్లో వాళ్ళ అమ్మ ఆరోగ్యం బాగాలేనందున లోన్ యాప్స్ ద్వారా రూ 15,000/- లోన్ తీసుకుని తీసుకున్న మొత్తానికి 5 రెట్లు ఎక్కువ మొత్తం డబ్బులు చెల్లించినప్పటికీ ఇంకా డబ్బులు కట్టాలని కట్టకపోతే లోన్ యాప్స్ వాళ్ళు ఆమె వ్యక్తిగత ఫొటోస్ వీడియోస్ ఆన్లైన్ లో అప్లోడ్ చేస్తామని బెదిరించడం వలన ఆ వేధింపులు తట్టుకోలేక చనిపోవాలనే ఉద్దేశంతో శ్రీశైలం వచ్చి శ్రీశైలం నందు గల శిఖరం దగ్గర లోని 20 అడుగుల ఎత్తుగల ఫారెస్ట్ ఫెన్సింగ్ గోడ నుంచి కిందికి దూకింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ, ప్రసాద్ రావు వారి సిబ్బంది రవికుమార్, వెంకటనారాయణ, నాగవేణి, శివమహింద్రరెడ్డి, రఘునాధుడు, రాజేంద్రకుమార్, ప్రసాద్, లాల్యా లతోపాటు వెళ్లి రాత్రి అంతా అడివి లో గాలింపులు చేపట్టి దొరకకపోయేసరికి, మళ్లీ తిరిగి వేకువ జామునుంది ఆమె కోసం అడివి లో గాలింపులు చేపట్టి అతి కష్టం మీద బుర్రి వెన్నెల ను కనిపెట్టి అడవి నుండి బయటకు తీసుకుని వచ్చి, ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించి దెబ్బలతో ఉన్న ఆమెను శ్రీశైలం దేవస్థానం హాస్పిటల్ నందు చికిత్స ఇప్పించి క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. లోన్ ఆప్స్ మరియు సైబర్ నేరాల దృష్ట్యా జాగ్రత్త వహించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగినది. యువతిని ప్రాణాలుతొ కాపాడినందుకు ఆమె కుటుంబ సభ్యులు శ్రీశైలం పోలీసులను అభినందించిన నంద్యాల జిల్లా ఎస్పి అభిజిత్ సింగ్ రాణా

## అదానికి దేశ సంపదను రోజు పెడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం.

### నిత్యావసర వస్తువుల ధరలు, కరెంట్ చార్జీలు తగ్గించకపోతే ప్రజా ఉద్యమం చేస్తాం.

#### -ప్రభుత్వాన్ని హెచ్చరించిన సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:
అదాని అవినీతి కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలని, పెరిగిన నిత్యావసరం ధరలు తగ్గించాలని,దేశ వ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త డిమాండే సందర్భంగా సిపిఐ నంద్యాల పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల మరో కార్యాలయం ముందు "నిరసన "కార్యక్రమం చేపట్టి, నంద్యాల ఎమ్మార్వో ప్రియదర్శిని కి కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, నాగరాముడు, ధనుంజయ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి.శ్రీనివాసులు, బి. శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి సురేష్, సిపిఐ నాయకులు రంజిత్, ఖలీల్, చాంద్, తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత సకల శాస్త్రముల సారాంశం.!

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే -ఘనంగా ముగిసిన భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:

భగవద్గీత సకల శాస్త్రముల సారాంశమని, మానవుడు మాధవుడుగా తనను తాను సముద్ధరించుటకు ఉపకరించే గ్రంధరాజము భగవద్గీత అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం, పద్మావతీ నగర్ లోని శ్రీకృష్ణ మందిరం నందు నిర్వహించిన భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలలో ప్రధమ,



ద్వితీయ, తృతీయ స్థానాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు 1000-00, 750-00, 500-00 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం, రామాయణ సంగ్రహం పుస్తకాలను బహూకరించారు. 6-7 తరగతులలో బి.సుస్మిత -ప్రధమ, ఎస్ చతురశ్రీ- ద్వితీయ, ఎన్.హనీష- తృతీయ 8-9 తరగతుల విభాగంలో యం.సూర్య ధరణి - ప్రధమ, బి. తరుణ్- ద్వితీయ, యం.షణ్ముఖేశ్వరి- తృతీయ విజేతలుగా నిలిచారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శ్రీకృష్ణ మందిర కమిటీ భోజన సౌకర్యాలు కల్పించారు. ఈ పోటీలకు యం.పార్వతి, డాక్టర్ ఎస్.దేవి దయానంద సింగ్, జి భానోజీ రావు, కె.శిరీష, యం. సంగీత, అపర్ణ దీపిక పుష్పలత, యం.సత్యా రెడ్డి న్యాయం నేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పార్థసారధి కృష్ణ, విజయ చంద్రుడు, వెంకటేశ్వర్లు, పృథ్వీరాజ్ యాదవ్, గోపాలకృష్ణ యాదవ్, శివశంకర్ యాదవ్, అరుణమ్మ,లక్ష్మీదేవి, వెంకటమ్మ, శ్రీకృష్ణ భగవాన్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# నంద్యాల ఐఎంఏ వైద్యుల ముందస్తు క్రిస్మస్ వేడుకలు







ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
ఐఎంఏ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, స్థానిక కార్మెల్ చర్చి లో ఆదివారం రాత్రి ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు అధ్యక్షతన,నిర్వాహక కమిటీ సభ్యులు వైద్యులు రాజశేఖర్ ,ఫ్రాంక్ మోహన్, కిషోర్, సచిన్ సుమంత్, రూఫస్ నిర్వహణలో జరిగిన ఈ ఉత్సవాలకు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిన్న బాబు ముఖ్య వక్తగా ,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి .రవి కృష్ణ, పాస్టర్ పాల్ వీరాంజనేయులు అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలలో డాక్టర్ సచిన్ సుమంత్, డాక్టర్ కిషోర్ బృందం, కీబోర్డ్ పై కిరణ్ అందించిన సంగీత సహకారంతో ఆలపించిన క్రిస్మస్ కరోల్స్ పాటలు ఆహూతులను అలరించాయి.డాక్టర్ చిన్నబాబు ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ మనిషిని సృష్టించిన దేవుడికి, మనిషికి మధ్య అనుసంధానం కొనసాగినప్పుడు మనిషి తన ధర్మాన్ని సక్రమ మార్గంలో పాటించే అవకాశం ఉంటుందన్నారు. పాల్ వీరాంజనేయులు క్రిస్మస్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ నంద్యాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. సంక్రాంతి సంబరాలు,రంజాన్ ఇఫ్తార్, క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకోవడం ఐకమత్యానికి దోహదం చేస్తుందని అన్నారు.మీ శత్రువులను కూడా ప్రేమించండి,నిన్ను ద్వేషించు వారి కొరకు ప్రార్థించండి అన్న అత్యున్నత క్షమాగుణాన్ని,ప్రేమ తత్వాన్ని జీసస్ ప్రబోధించారని అన్నారు. డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, డాక్టర్ జఫరుల్లా ప్రసంగించారు. డాక్టర్ రాజశేఖర్ రచించిన ప్రత్యేక క్రిస్మస్ గీతాన్ని ఆవిష్కరించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. అతిధులు,ఆహుతులు కొవ్వొత్తులు వెలిగించి క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు.ముఖ్య వక్తగా పాల్గొని సందేశం ఇచ్చిన డాక్టర్ చిన్న బాబును ఐఎంఏ నంద్యాల తరఫున సత్కరించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ వైద్యులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రాణి ప్రమీల,డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ సచిన్ సుమంత్, డాక్టర్ డాక్టర్ ఎస్తేర్ కిషోర్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రూఫస్, డాక్టర్ నిస్సీ రూపస్,డాక్టర్ రేచల్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ వినోద్ ,డాక్టర్ ప్రతిభా గ్లోరీ, డాక్టర్ రాబర్ట్ కెనడి , కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

# నంద్యాల కాంగ్రెస్ ఆధ్వర్యంలో

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్యపాల్గొన్నారు కార్యాలయంలో శ్రీమతి సోనియా గాంధీ పేరుతో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మిఠాయిలు, చీరలు పంపిణీ చేయడం జరిగింది. శ్రీమతి సోనియాగాంధీ ఏఐసీసీ అధ్యక్షురాలు 78వ జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని గాంధీనగర్లో సీఎస్ఐ చర్చి యందు 15 మందికి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది నంద్యాల అధ్యక్షులు చింతలయ్య ఆఫీస్ నందు మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం కూడా కార్యక్రమం కూడా జరిగింది. ప్రజలకు అందరికి స్వీట్లు పంచుకోవడం జరిగింది మరి ముఖ్యంగా అధ్యక్షులు చింతలయ్య మాట్లాడుతు భారత దేశ మొట్ట మొదటి ప్రధానమంత్రి నెహ్రూ ఇందిరా గాంధీ ఆమె భర్త అయినటువంటి రాజీవ్ గాంధీ ఆమె కుమారుడు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ నేడు భారతదేశ పార్లమెంటులో లోకసభ సభ్యులుగాను సోనియా గాంధీ రాజ్యసభలో సభ్యురాలుగా ప్రాతినిథ్యం వహిస్తున్నారు. పార్లమెంట్లో నేడు బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేకతను దీటుగా ఎదురుకుంటూ భారతదేశం మనలను పొందిన వ్యక్తిగా గాంధీ కుటుంబంలో ఇందిరాగాంధీ కోడలు గాను భారతదేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీలను ఏకం చేసి 2004, 2009 సంవత్సరా లలో భారతదేశపు ప్రధానమంత్రిగా ఆనాటి ఆర్థిక శాస్త్రవేత్త అయినటువంటి డాక్టర్ మన్మోహన్ సింగ్ రెండుసార్లు ప్రధానమంత్రిగా చేసిన ఘనత శ్రీమతి సోనియాగాంధీ దక్కింది నాడు భారతదేశాన్ని అగ్ర పదంలో నడిపించిన ఘనత కూడా శ్రీమతి సోనియా గాంధీ దక్కిందని అన్నరు.ఈ కార్యక్రమంలో నంద్యాల టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య బండి ఆత్మకూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు అబ్రహం శ్రీశైలం నియోజకవర్గం కన్వీనర్ జజ్జరా రవిబాబు ,సలాం భాష సాలమ్మ కి చీరల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది అహ్మద్ భాయ్ సలాం నంద్యాల ఇంచార్జి పుల్లయ్య వెంకటేశ్వర్లమ్మ నరసింహులు ఆర్టీసీ తిమ్మయ్య ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అదాని గ్రూప్ కంపెన అవినీతిపై విచారణ జరిపించి అరెస్టు చేయాలి.

## -గోస్పాడు గ్రామంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లనుఅడ్డగించిన సిపిఐ. రైతు సంఘం నాయకులు.




ఆంధ్ర ప్రగతి గ్రాస్పాటు డిసెంబర్ 09:
దేశంలో అదాని గ్రూపు కంపెనీలు విద్యుత్తు ఒప్పందాలపై కుంభకోణాలను వెలికి తీసి అవినీతికి పాల్పడిన అతనిని వెంటనే అరెస్టు చేయాలని.పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని. నిత్యాశ ధరలు తగ్గించాలని. స్మార్ట్ మీటర్ల బిగింపు మానుకోవాలని. నిరుద్యోగం నిర్మించాలని. సిపిఐ జాతియ సమితి పిలుపు మేరకు డిమాండ్స్ డే. సందర్భంగా గోస్పాడు మండల కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి అనంతరం గోస్పాడు ఎమ్మార్వో గోసుమొద్దిన్ కు డిమాండ్ తో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరంగోస్పాడు గ్రామంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న సిబ్బందిని అడ్డుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి హరినాథ్ అధ్యక్ష వహించడము జరిగింది.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎస్ జిలాని భాష.సిపిఐ గోస్పాడు గ్రామ శాఖ సహాయ కార్యదర్శి మౌ లభాష.ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకుడు డి గోకారి.నాగరాజు పాల్గొన్నారు.

# కనికరం లేని కన్నకొడుకులు

## రాములమ్మకి అండగా నిలిచిన స్ఫూర్తి దాతలు.!







**ఆంధ్ర ప్రగతి డోన్/నంద్యాల జిల్లా నవంబర్ 09:**
కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన రాములమ్మ అందరు ఉండి కూడా అనాథల రోడ్డుపై ఉండగా స్ఫూర్తి సేవా సమితి బృదం పురుగులు పట్టిన రాములమ్మ చేతి గాయానికి మూడు నెలలపాటు సపర్యలు చేసి సంపూర్ణ ఆరోగ్యవంతురాలిగా చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. రాములమ్మ విషయంలో అన్ని విధాలుగా అండగా నిలిచిన మదీనా క్లినిక్ మౌలాలి కు, వారి సిబ్బందికి, స్ఫూర్తి దాతలకు, ఆశ్రయం ఇచ్చిన పద్మావతి, కాశీనాయన సేవాశ్రామాల నిర్వాహకులకి స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. కన్న కొడుకులు పట్టించుకోకపోయినా ఆదుకున్న స్ఫూర్తి టీమ్ కి రాములమ్మ కన్నీటి కృతజ్ఞతలు తెలియజేశారు. దేవుడు ఇచ్చిన అవకాశాన్ని మేము నిర్వర్తించామని స్ఫూర్తి మధు అన్నారు.

## సిజరిన్ కాన్పులు చేస్తూ మహిళల ప్రాణాలు చలగాటమాడుతున్న

# ప్రైవేట్ హాస్పిటల్లో పై చర్యలు తీసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ కి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ఫిర్యాదు



కర్నూలు ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 09:
జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల వారు ఆరోగ్యశ్రీ కింద గర్భిణీ స్త్రీలకు కాన్పులు చేయకుండా సిజేరియన్ కాన్పులో చేస్తూ ఆరోగ్యశ్రీ డబ్బుల కోసం మహిళల ప్రాణాలతో అలగాటమాడుతున్న ప్రైవేట్ చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నగర కార్యదర్శి తిరుపాల్ సోమవారం ప్రజాదర్బార్ లో జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లో వారు గర్భిణీ స్త్రీల పట్ల వ్యవహరిస్తూ ఎలా పెడితే ఎలా సీజరిన్ కాన్పులు చేస్తున్నారు అలాగే కాన్పులు చేసిన తర్వాత వారిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మగపిల్లాడు పుడితే 2000 ఆడపిల్ల పుడితే 1000 ఆస్పత్రి సిబ్బంది నిలువు దోపిడి చేస్తున్నారు ఇలాంటి ఆసుపత్రిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు పార్టీ నాయకులు పుల్లన్న, రమేశ్, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

